DCA
DRUGS CONTROL ADMINISTRATION
TELANGANA

తెలంగాణ ప్రభుత్వం
ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ

# ప్రజా అవగాహన – యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (AMR) - పెరుగుతున్న ప్రజారోగ్య ముప్పు

## AMR ను ఎదుర్కోవడంలో ప్రజల పాత్ర

### డాక్టర్ సూచనతోనే యాంటీబయాటిక్స్ వాడండి

- అర్హత కలిగిన వైద్యుడు రాసినప్పుడు మాత్రమే **యాంటీబయాటిక్స్** వాడాలి.
- సరైన **Prescription** (డాక్టర్ చీటి) ఉంటేనే మెడికల్ షాప్‌లో యాంటీబయాటిక్స్ కొనాలి.
- వైద్యుల సలహా లేకుండా నేరుగా మెడికల్ షాప్‌లో కొనకండి. స్వయంగా మందులు వాడకండి.

### యాంటీబయాటిక్స్ ఎప్పుడు పనిచేస్తాయి — ఎప్పుడు పనిచేయవు తెలుసుకోండి

❌ **వైరల్ జబ్బులకు యాంటీబయాటిక్స్ వాడకండి**

- యాంటీబయాటిక్స్ బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లకు మాత్రమే పనిచేస్తాయి.
- సాధారణ జలుబు, ఫ్లూ (ఇన్ఫ్లుయెంజా), ఇతర వైరల్ జ్వరాలకు యాంటీబయాటిక్స్ పనిచేయవు.
- **అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ వాడితే AMR కు దారి తీయవచ్చు.**

### ❌ అర్హత లేని వ్యక్తుల (నకిలీ వైద్యుల) సలహా తీసుకోకండి

- అర్హత లేని వ్యక్తులు (నకిలీ వైద్యులు) చెప్పినట్లు యాంటీబయాటిక్స్ ప్రారంభించకండి.
- అర్ధ డోసులు లేదా తక్కువ శక్తి ఉన్న మందులు **AMR** కు దారి తీయవచ్చు.

⚠ **తప్పుగా మందులు వాడితే సూక్ష్మక్రిములు బలపడుతూ, యాంటీబయాటిక్స్ పనిచేయకుండా మారే ప్రమాదం ఉంది.**

### పూర్తి కోర్సును తప్పనిసరిగా పూర్తిచేయండి

✔డాక్టర్ చెప్పిన విధంగా పూర్తి మందుల కోర్సు తీసుకోండి:

**సరైన డోసు – సరైన సమయం – సూచించిన రోజుల వరకు** తీసుకోండి

❌ ఆరోగ్యం మెరుగుపడినా మధ్యలో ఆపకండి.

మధ్యలో ఆపితే బ్యాక్టీరియా పూర్తిగా నశించక, యాంటీబయాటిక్స్‌కు Resistance (AMR) ఏర్పడే అవకాశం ఉంది.

### ❌ యాంటీబయాటిక్స్ పంచుకోకండి - మిగిలినవి మళ్లీ వాడకండి

- మీ మందులు కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో పంచుకోకండి.
- గతంలో మిగిలిన యాంటీబయాటిక్స్ మళ్లీ వాడకండి.
- ప్రతి జబ్బుకు డాక్టర్ పరీక్ష అవసరం.

### మందుల విషయంలో జాగ్రత్తగా ఉండండి!

మీకు: తలనొప్పి? జలుబు? కడుపు నొప్పి? వచ్చినప్పుడు **యాంటీబయాటిక్స్ కొనడానికి ముందు ఆలోచించండి:**

**?** డాక్టర్ Prescription లేకుండా తీసుకుంటే, అవసరమైనప్పుడు ఇవి పనిచేస్తాయా?

⚠ **గుర్తుంచుకోండి**:

**ఈ రోజు అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ వాడితే, రేపు నిజంగా అవసరమైనప్పుడు పనిచేయకపోవచ్చు.**

### మాట్లాడండి — అవగాహనను పెంచండి!

మీ కుటుంబం మరియు సమాజాన్ని రక్షించడంలో మీరు సహాయం చేయవచ్చు. మీ స్నేహితులకు చెప్పండి. మీ కుటుంబానికి చెప్పండి. మీ పొరుగువారికి చెప్పండి.

**"Misusing and overusing antibiotics puts us all at risk."**

✓ **Together, We Can Curb Antimicrobial Resistance**

**Responsible Use Today — Protection for Tomorrow**

***ప్రజాప్రయోజనార్థం జారి చేసినవారు***
ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ, తెలంగాణ ప్రభుత్వం